జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం 20, నవంబర్ 2025

www.prajajyothinews.com

## 1.98 కోట్ల రూపాయలతో
# పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి



వివరాలు 9లో..




# సర్పంచ్ ఎన్నికలపై..
# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

నవంబర్ 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ
నవంబర్ 22న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం
నవంబర్ 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ
3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు

తలకొండపల్లి నవంబర్19 (ప్రజాజ్యోతి): తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా సవరణకు మరోసారి షెడ్యూల్ ప్రకటించింది..నవంబర్ 20 నుంచి 23వ తేదీ వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా.. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి..

వివరాలు 7లో..

## శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు

బొబ్బ నవతారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరిన ఎం.విమల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెకరేటరీ లింగంపల్లి షాప్స్ అసోసియేషన్ జనరల్ సెకరేటరీ కె.శంకర్ క్లాసికల్ డాన్స్ టీచర్ మాదాని దివ్యరెడ్డి మరియు కె.రఘునాథ్ రెడ్డి వారితో పాటు వారి అనుచరులు కూడా బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగినది



## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వని
# పాఠశాలపై కఠిన చర్యలు

-టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ

వివరాలు 5లో..



# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య



వివరాలు 4లో..



# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జిల్లా గ్రంధాలయ చైర్మన్

వివరాలు 3లో..

# వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ చేపట్టిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

### మందుల కొరతపై ఆసుపత్రి సిబ్బందిపై ఆగ్రహం
### త్వరలో పేషెంట్లకు అందుబాటులోకి సిటీ స్కాన్
### ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో అన్ని సౌకర్యాలు



**అబ్దుల్లా పూర్ మెట్టు నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మందుల కొరత మీద పలు సమస్యలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వివరించారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి హాస్పిటల్ కు ప్రతినిత్యం 1200 మంది ఔట్ పేషెంట్లు, ఈ. హెచ్. ఎస్. వారు 200 మంది, నెలకు దాదాపు 300 డెలివరీలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అత్యంత రద్దీగా ఉండే హాస్పిటల్ నందు ఇదొకటి అని అన్నారు. దాదాపు మూడు నెలల క్రితం ప్రజాఅవసరాల దృష్ట్యా సీ. టీ. స్కాన్ యంత్రం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అట్టి సీ. టీ. స్కాన్ యంత్రం ఇప్పటికే హాస్పిటల్ నందు అమర్చడం జరిగింది అన్నారు. ఇట్టి సీ. టీ. స్కాన్ కోసం నూతన ట్రాన్స్ఫార్మర్స్ అవసరం ఉన్న నేపథ్యంలో సుధీర్ రెడ్డి స్థానిక ఎలక్ట్రిక్ డీ. ఈ. కి ఫోన్ చేసి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే హాస్పిటల్ నందు పేషెంట్స్ కోసం లిఫ్ట్ కూడా మంజూరు అయింది అని అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని అన్నారు. అలాగే హాస్పిటల్ ఆవరణలో ప్రజల సౌకర్యం కోసం ఫార్మసీ రక్త నమూనా సేకరణ కోసం స్థలం కేటాయించిన నేపథ్యంలో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. లోపల రద్దీ నివారణలో భాగంగా అతి త్వరలో లోపల నుంచి బయటకు ఫార్మసీ తరలించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే హాస్పిటల్ బయట ఉన్న స్థలంలో పార్కింగ్ కోసం అప్పటి ఎన్. జీ. ఓస్. సొసైటీ వారిని అనుమతి అడగడం జరిగింది వారు దయతో ప్రజా అవరసరాల కోసం ఇవ్వడం జరిగింది అని అన్నారు. దానికి గాను ఎన్. జీ. ఓస్. సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే హాస్పిటల్ నందు మందుల కొరత మీద హాస్పిటల్ సిబ్బంది మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్ కు వచ్చే పేషెంట్స్ అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అతి త్వరలోనే సీ. టీ. స్కాన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు దామోదర్, జయమాల, రాజన్, అనిల్ కుమార్, వినయ్ కుమార్, బి. ఎన్. రెడ్డి. నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, మాధవరం నర్సింహారావు, ముద్దగోని సతీశ్ గౌడ్, పొగుల రాంబాబు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**: కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా షిరిడి సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్తీకమాసం చివరి రోజును పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప షిర్డీ సాయిబాబా వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం స్థానికవాసులతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి, ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు... ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర నెలలో చేసే పూజలు ప్రతి ఇంటికి శాంతి, అభివృద్ధి, సౌభాగ్యాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో నిర్మిస్తున్న దేవాలయాన్ని.. అభివృద్ధి సంబంధిత అంశాలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ మిగిలిన అభివృద్ధి పనులపై ఆలయాన్ని సందర్శించానని తెలిపారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా మిగిలిన పనులను ప్రారంభిస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, హరీ, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు, రమా, నాగేందర్, ఎల్లేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, కుమారి, రోజరాణి, దేవి, రాంబాబు, మోహన్ రావు, భద్ర స్థానికవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో థామస్ కుక్ ఇండియా ఫారెక్స్ కార్డులు ఇప్పుడు బ్లింకిట్ ద్వారా

### బార్డర్‌లెస్ మల్టీకరెన్సీ కార్డులను కస్టమర్లకు నిమిషాల్లో డెలివరీ చేయడానికి




**శేరిలింగంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**: ఢిల్లీ, ముంబై మరియు బెంగళూరులో విజయవంతమైన ప్రారంభాల తర్వాత, భారతదేశపు ప్రముఖ ఓమ్నీచానెల్ ఫారెక్స్ సేవల సంస్థ థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్, హైదరాబాద్‌లో బ్లింకిట్ ద్వారా తక్షణ ఫారెక్స్ కార్డ్ డెలివరీ సేవను విస్తరించింది. ఈ సేవను ఇటీవల పుణె, చెన్నైలో కూడా ప్రారంభించారు. ఈ విస్తరణతో, థామస్ కుక్ యొక్క బార్డర్‌లెస్ ట్రావెల్ కార్డ్ (వినోద ప్రయాణికుల కోసం) స్టడీ బడీ (విద్యార్థుల కోసం) కార్డులు హైదరాబాద్ కస్టమర్లకు వేగంగా ఇంటి వద్దకు చేరవచ్చు. హైదరాబాద్‌ను ఈ విస్తరణలో చేర్చడం వ్యూహాత్మకం ఇది హైటెక్ సిటీ, టి-హబ్ వంటి ప్రముఖ ఐటీ పార్కులతో కూడిన టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ కేంద్రంగా ఉంది. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పనిచేస్తున్న అనేక మంది



ప్రొఫెషనల్స్‌ను ఆకర్షించింది, తద్వారా అంతర్జాతీయ ప్రయాణాలపై అధిక ఆసక్తి మరియు ఖర్చు సామర్థ్యం పెరిగింది. అంతేకాక, హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్య, ప్రయాణాలపై ఖర్చు చేసే మధ్యతరగతి ఉన్నత మధ్యతరగతి వర్గం వేగంగా పెరుగుతోంది, ఇది సౌకర్యవంతమైన మరియు నమ్మదగిన ఫారెక్స్ పరిష్కారాలకు ఉన్న డిమాండ్‌ను సూచిస్తుంది. థామస్ కుక్ ఇండియా, బ్లింకిట్ ద్వారా ఖాళీ ఫారెక్స్ కార్డులను వేగంగా డెలివరీ చేసే దేశంలో మొట్టమొదటి ఫారెక్స్ సేవా సంస్థ. డెలివరీ అనంతరం, వీడియో-కేవైసీ చట్టపరమైన విధానాల ప్రకారం కార్డ్ లోడింగ్ వంటి ప్రక్రియలను థామస్ కుక్ ఇండియా యొక్క ప్రత్యేక ఫారెక్స్ బృందం నిర్వహిస్తుంది. ఈ సమగ్ర పరిష్కారం ద్వారా హైదరాబాద్ కస్టమర్లు ఒక గంటలోపే పూర్తిగా ట్రావెల్ రెడీ అవుతారు. అది కూడా ఇంటి సౌకర్యంలోనే. ఇది సంవత్సరాంత ప్రయాణ సీజన్‌కు అనుగుణంగా ఉండి, వినోద, విద్యార్థి ప్రయాణికుల ఫారెక్స్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది. ఇది మా ఘర్ పే ఫారెక్స్ కార్యక్రమం, వాట్సాప్, గూగుల్ పే, టిసి పే వంటి డిజిటల్ ఆవిష్కరణలకు అనుబంధంగా ఉంటుంది. ఈ ప్రతి చర్య కూడా మా ఇండియా కా ఫారెక్స్ స్పెషలిస్ట్ స్థానం బలోపేతం చేస్తూ, డిజిటల్-ఫస్ట్ వినియోగదారులకు వేగం, భద్రత నమ్మకంతో సేవల అందుబాటును పునర్నిర్వచిస్తోంది.

# శేరిలింగంపల్లి లో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**బొబ్బ నవతారెడ్డికాంగ్రెస్ పార్టీ నుండి బీఅర్ఎస్ పార్టీ లో చేరిన ఎం. విమల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సేకరేటరీ**
**లింగంపల్లి షాప్స్ అసోసియేషన్ జనరల్ సేకరేటరీ కె. శంకర్**
**క్లాసికల్ డాన్స్ టీచర్ మాదాని దివ్య రెడ్డి మరియు కె. రఘునాథ్ రెడ్డి**
**వారితో పాటు వారి అనుచరులు కూడా బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగినది**



**శేరిలింగంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో శేరిలింగంపల్లి బీ. ఆర్. ఎస్ పార్టీ ఇంచార్జి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు సూచనలు, సలహా మేరకు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ విమల్ కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగినది. ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ... శేరిలింగంపల్లి లో అభివృద్ధి కుంటు పడింది, ప్రజలు సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు, వారూ ఏ పార్టీ లో ఉన్నారో వారికె తెలియని పరిస్థితిలో ప్రజలు అయోమయంలో వున్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి వారి పదవులను కాపాడుకోవడానికి కృషి చేస్తున్నారు రాబోయే కాలం లో ప్రజల వ్యతిరేకత తో బీ. ఆర్. ఎస్ పార్టీ లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయి అని ఆమె తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, వాల హరీష్, పార్నంది శ్రీకాంత్, రవీందర్ యాదవ్, గౌస్, బాబు మల్లేష్ మఠియుమల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 24న బిజెపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో శాంతియుత ధర్నా

### - ఉద్యమ నాయకుడు రాజారాం యాదవ్ ధర్నాను జయప్రదం చేయండి



**శేరిలింగంపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)**: ఉద్యమ నాయకుడు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో 24న బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద చేపట్టే శాంతియుత (గాంధీగిరి) ధర్నాను జయప్రదం చేయండి. బి. సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్. శేరిలింగంపల్లి ఈ నెల 24 తేదీన సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతియుత ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. బీసీ జనసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సెంట్రల్ యూనివర్సిటీ వద్ద శాంతియుత (గాంధీగిరి) ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి. సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్, బిఆర్ ఎస్వీ అధ్యక్షుడు బోవేని యుగేందర్, హెచ్ సీయూ జనరల్ సెక్రెటరీ పుత్తడి సందీప్, ఓయూ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్, బిజెపిలదే అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండమే మార్చుతామని అన్నారు. బిసిలను వెంటేసుకుని పల్లకి మోసే బోయలుగా చూస్తున్నారు తప్పా వారికి రాజ్యాంగ బద్ధంగా వారికి దక్కే హక్కులను హరిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బిసి పెడెరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న, బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు తమ వంతు మద్దతు తెలిపాలని కోరారు. పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

# శిల్పారామములో హస్తకళల మేళ కూచిపూడి నృత్యప్రదర్శన





**శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్,డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ ,మినిస్ట్రీ అఫ్ఘ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళల మేళ సందర్శకులనుఆకట్టుకుంటుంది. కార్పెట్స్,ఖాదీ షర్ట్స్,కలంకారీ ,గొల్లబామ, పోచంపల్లి,గద్వాల్, వేంకటగిరి చీరలు,మెటల్ క్రాఫ్ట్,లెతెర్ క్రాఫ్ట్, మధుబని పెయింటింగ్స్,బొబ్బిన్ లేస్ వర్క్స్, మరిఎన్నో వివిధ రాష్ట్రాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము,రంగనాథం, ముద్దుగారే యశోద, ఓం సర్వాణి, జయ జయ దుర్గే, అన్నమాచార్య కీర్తనలు,శ్యామల మీనాక్షి, సీత కళ్యాణం మొదలైన అంశాలను చైత్ర, రూప, హరిణి,రిషిత,సమీక్షిత, శ్రీనిక, ప్రణీత, దక్ష, యుక్తశ్రీ,మోక్షిత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## పెన్షన్ లైన్ రహదారిపై అక్రమ కబ్జాలు. కబ్జాదారుల ఆరాటం అధికారుల నిశ్శబ్దం పై స్థానికుల ఆగ్రహం.

**బోయిన్ పల్లి, నవంబర్ 19. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డ్ పరిధిలోని పెన్షన్ లైన్ రహదారిని కొందరు కబ్జా దారులు ఆక్రమిం చారు. ప్రతిరోజూ ఈ రహదారి



గుండా ప్రభుత్వం ఉ ద్యో గు లు , ప్రజాప్రతినిధులు, వేలాది మంది ప్రయాణం సాగిస్తున్నప్పటికీ, రహదారిని బహిరంగంగా మూసివేసి అక్రమ నిర్మాణాలకు సన్నాహాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు ప్రయత్నాలు పాలకుల నిర్లక్ష్యం? స్పష్టంగా కనిపించే ఈ కబ్జాపై సంబంధిత అధికారులు, పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఎంత విలువైన, ప్రజలకు ఆవశ్యకమైన ఈ రహదారిని రక్షించాల్సిన సమయంలో అధికా రులు స్పందించకపోవడం ఏమిటి అనే అనుమానాలు వ్యక్తమవుత ున్నాయి. రహదారిని కాపాడండి %-% స్థానికుల డిమాండ్కబ్జాదారుల చోర్యల నుండి రహదారిని కాపాడి, ప్రజల ప్రయాణానికి ఉపయోగపడేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులు, కంటోన్మెంట్ బోర్డు అధికారులు ముందుకు రావాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వాసవి డయగ్నస్టిక్ సెంటర్ ప్రారంభచిన పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి )** సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపినట్లుగా పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. సితాఫలమండీ ఫ్రైడే మార్కెట్ లో వాసవి డయగ్నస్టిక్ సెంటర్లో బాలానగర్ లయన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంటర్లో ఏర్పాటు చేసిన కొత్త ఎక్స్%-%రే, ఈసీజీ పరికరాలను పద్మారావు గౌడ్ ఉద్ఘాటించారు. వైద్య, విద్యా రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇవి పేదలకు సులభంగా అందుబాటులో ఉండేందుకు మూడు కొత్త ఆసుపత్రుల నిర్మాణం చేపట్టినట్లు పద్మారావు గౌడ్ వెల్లడించారు. ఉచిత సేవలు అందించే స్వచ్ఛంద సంస్థలకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్ కుమార్, ధన శేఖర్, శ్యామల్ రావు, గుండా శ్రీనివాస్, సుభోద్ గుప్తా, మహంకాళి ఉమా మహేశ్వర్, నేతలు పుప్పల్ల విరేశం గుప్తా, సీ. ఎస్. నరసింహ రావు, రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జిల్లా గ్రంధాలయ చైర్మన్**

**చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి):** దేశానికి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని షాబాద్ చౌరస్తా వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాజీ దేశ ప్రధాని ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు అభివృద్ధి పనులు సంస్కరణలు అందరికీ ఆదర్శం అని అన్నారు. దేశ సమగ్రతను కాపాడడంలో ఎక్కడ వెనక్కి తగ్గని నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. సామాజిక రాజకీయ సాంస్కృతిక ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరా గాంధీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటరని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు,



మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పాండు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్, నరేందర్, హనీఫ్, కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, నరేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక దీపోత్సవం, దేదీప్యమానం. బోయినపల్లి శివ గణపతి ఆలయంలో మాస శివరాత్రి పూజలకు భక్తుల వెల్లువ



**బోయినపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా బోయినపల్లి ప్రాంతంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, శివ%-%పార్వతుల పల్లకి సేవలు, దీపోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బోయినపల్లి శివ ఎన్క్లేవ్, సాయి పద్మజ కాలనీ పరిధిలోని బుధవారం శివ గణపతి ఆలయంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవం సందడి ప్రత్యేక ఆకర్షణగా మారింది. శివ%-%పార్వతుల పల్లకి సేవ కొనసాగిన సమయంలో 'ఓం నమః శివాయ', 'హర హర మహాదేవ' నామస్మరణలతో మొత్తం కాలనీ మారుమ్రోగిపోయింది. అనంతరం ఆలయం వద్ద అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనం సాయి రామ్, ఈశ్వరి దంపతులు ఆధ్వర్యంలో నిర్వర్తించారు. ఈ సందర్భంగా తులసీదాస్, విక్రమ్, మల్లికార్జున, హనుమత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త సెట్విన్ భవన సముదాయం పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్ నవంబర్ 19, (ప్రజా జ్యోతి ):** సితాఫలమండీ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సెట్విన్ నూతన భవన సముదాయాన్ని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, నగరంలోని పెద్ద సంఖ్యలో యువతీయువకులు ఉపాధి అవకాశాలు పొందేలా, నైపుణ్యాలు సాధించేలా సెట్విన్ కొత్త కేంద్రాన్ని ఆధునిక సదుపాయాలతో రూపొందిస్తున్నామని తెలిపారు. యువత అవసరాలకు అనుగుణంగా శిక్షణా గదులు, ప్రయోగశాలలు, ఇతర వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త సెట్విన్ కేంద్రం మరిన్ని మూడు నెలల్లో సిద్ధమవుతుందని, ఆ అనంతరం పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమవుతాయని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌కి వినతిపత్రం

**- కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 కాలనీ సంక్షేమ సంఘం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ షామీర్పేట్ లోని వారి కార్యాలయంలో బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ఈటల రాజేందర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. సాహనుకులంగా స్పందించిన ఈటల త్వరలోనే కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వీరాస్వామి గౌడ్ మరియు తదితరులు ఉన్నారు.



# తార్నాకాలో డిప్యూటీ మేయర్ బస్తీ బాట పాదయాత్ర

**- రోడ్డుల సమస్యలపై వెంటనే మరమ్మతులకు ఆదేశాలు**

**సికింద్రాబాద్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి ):** తార్నాకా ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బస్తీ బాట పాదయాత్ర నిర్వహించారు. ఆమెతో పాటు టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రహదారల దుస్థితి, డ్రైనేజీ అవరోధాలు, గుంతలు, నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్‌కు అంతరాయం పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలను సేకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "ప్రజలు ప్రతి రోజూ ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు ఇక ముందు వాయిదా లేకుండా పరిష్కారం అవుతాయి. సంబంధిత అధికారులకు వెంటనే మరమ్మతులు ప్రారంభించేందుకు ఆదేశించాం. పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది," అని అన్నారు. అదనంగా స్ట్రీట్ లైట్ల సమస్యలు, డ్రైనేజీ సిల్ట్ తొలగింపు, మురుగు నీటి సమస్యలు, ఫుట్‌పాత్ దెబ్బతినడం వంటి అంశాలను అధికారులు నమోదు చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ మేయర్ వెల్లడించారు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో



స్థానికులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. ప్రజల సూచనలను భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగం చేస్తామని డిప్యూటీ మేయర్ హామీ ఇచ్చారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య**



**చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి):** ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ సమీపంలో గల శ్రీ శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీస్ లో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రైతురు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మధుసూదన్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పాండు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, నరేందర్, హనీఫ్, కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, నరేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, పైండ్ల ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి మహేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్**

**- ఏబీవీపీ ఆధ్వర్యంలో కృష్ణవేణి హై స్కూల్లో ఘనంగా స్త్రీ శక్తి దివస్**



**చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి):** విద్యార్థినులు ఝాన్సీ లక్ష్మీ బాయిని ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి, స్త్రీ శక్తి దివస్ కార్యక్రమాన్ని ఏబీవీపీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థినిలు ఝాన్సీ రాణి అడుగుజాడల్లో నడవాలన్నారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్ప వీరవనిత మొట్టమొదటి భారతదేశ స్వాతంత్ర్య సమర యోధురాలు అని అన్నారు. భారత వీర నారీ ధీరత్వానికి ప్రతీక రాణి లక్ష్మీబాయి జీవితం త్యాగం మాతృభూమి పట్ల ఉన్న అపార భక్తిని స్మరించుకున్నారు. మహిళల్లో ఉన్న ధైర్యం ఆత్మవిశ్వాసం నాయకత్వ గుణాలను వెలికితీయడం సమాజం బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి మహిళ రుద్రమదేవిల ముందడుగు వేస్తే అణిచివేత వివక్ష అన్యాయం అన్ని తుడిచిపెట్టుకుపోతాయని తెలిపారు. 1857 స్వతంత్ర సమరంలో ఆమె పోషించిన పాత్ర బ్రిటిష్ అణిచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. రాణి ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యం నాయకత్వం దేశభక్తి ప్రతి భారత యువతి యువకుడు పులికిపుచ్చుకొని స్వీయ బలం స్వీయ రక్షణ సమాజ సేవ పట్ల అవగాహన పెంపొందించడం స్త్రీ శక్తి దివస్ యొక్క ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మణిదీప్, శివ, పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్,ఇజ్జత్ నగర్,హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,సీనియర్ నాయకులు నరసింహ యాదవ్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చేపట్టడం వలన ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ఉంటాయని హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.

# బిజెపి గెలుపుతో గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**- ఎంపీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**





**చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామంలో ఎంపీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్నారు. దేశ ప్రజల ప్రజల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. మోడీ పాలనలో దేశ రక్షణ, దేశ ఆర్థిక అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, లొంక శ్రీనివాస్ గౌడ్, అభిలాష్ రెడ్డి, శ్రీకాంత్ బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌డిపి నాలా పనులను వేగవంతం చేయాలి

### - మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,నవంబర్ 19,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్ ఎన్ డి పి నాలా పనులు ఎందుకు నత్తనడక నడుస్తున్నాయని, "ఈ కాలనీలో స్థానిక ప్రజలు చాలా కాలంగా మురుగునీరు, వర్షపు నీటి సమస్యల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదో అధికారులు సమగ్రంగా సమీక్ష చేసి, వెంటనే సిబ్బందిని పెంచి పనులను వేగవంతం చేయాలి" అని స్పష్టం చేశారు. అధికారులను త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామ్, డీఈ, ఏఈ, ఎస్ఎన్‌డిపి విభాగాధికారులు, నాయకులు సు. రెడ్డి కృష్ణారెడ్డి, అబ్దుల్లా సహా నబిల్ కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## అందెశ్రీ సంతాప సభలో కనకమామిడి యువకులు

### పాశం యాదగిరితో కలిసి నివాళులు ఘటించిన కనకమామిడి సన్నీ,శ్రీధర్



**మొయినాబాద్ : నవంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఇటీవల మృతిచెందిన రాష్ట్ర గీత రచయిత,ప్రముఖ కవి అందెశ్రీ సంతాప సభ బుధవారం ఘట్ కేసర్ లోని అవుషాపూర్ లో నిర్వహించారు. మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామానికి చెందిన కనకవామిడి సన్నీ,అడ్వకేట్ శ్రీధర్ అందెశ్రీ సంతాప సభలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారుడు పాశం యాదగిరితో కలిసి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ.. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశాడు. తెలంగాణ సమాజానికి,సాహిత్యానికి అందెశ్రీ మరణం తీరని లోటన్నారు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ ' గీతం రాష్ట్ర ఉద్యమ సమయంలో కోట్లాది మందికి స్ఫూర్తినింపి నేడు మరణించాక కూడా బ్రతికే ఉన్నాడని ఆయన కొనియాడారు,

## మోడల్ స్కూల్ పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కళ్యాణి



**మహేశ్వరం, నవంబర్ 19,(ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కళ్యాణి మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా, ఆమె 1857 నాటి భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఒక ధీరమైన వీరవనిత అని గుర్తు చేసుకుంటారు. ఆమె అసలు పేరు మణికర్ణిక తాంబే అని, వారణాసిలో జన్మించి చిన్నతనం నుండే యుద్ధ విద్యల్లో శిక్షణ పొందిందని ఈ జయంత్ సందర్భంగా స్మరించుకుంటారు. ఝాన్సీ రాజ్యం కోసం బ్రిటిష్ పాలన నుండి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం ఆమెను భారతీయ జాతీయవాదానికి చిహ్నంగా మార్చింది. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రెటరీ రాఘవేంద్ర , ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్, ఎబివిపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సయ్యద్, ఎబివిపి మహేశ్వరం టౌన్ జాయింట్ సెక్రెటరీ ప్రణీత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు

### -టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం

### - జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మా, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు. ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీజాపూర్ హైవే విస్తరణ పనులను వేగవంతం చేయండి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### - బీజాపూర్ జాతీయ రహదారి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి):** బీజాపూర్ జాతీయ హైవే పనులను వేగవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం బీజాపూర్ హైదరాబాద్ జాతీయ హైవే నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. రహదారి నాణ్యత పని వేగం కాంట్రాక్టర్ల సమన్వయం వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీజాపూర్ హైవే రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ హైవే పూర్తి కావడం వల్ల చేవెళ్ల వికారాబాద్ తాండూర్ పరిధి పరిసర ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఊతం లభిస్తుందన్నారు. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందన్నారు. హైవేపై మలుపుల వద్ద రోడ్డు వెడల్పును పెంచాలని మూల మలుపుల వద్ద రేడియం ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పెంటయ్య గౌడ్, రాములు, మధుసూదన్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, వీరేందర్ రెడ్డి, గుండాల రాములు, ధవల్గారి గోపాల్ రెడ్డి, మల్లేష్,నరేందర్, జనార్ధన్, నర్సింలు, పాండు యాదవ్, పైండ్ల ప్రశాంత్ రెడ్డి, పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## క్రీడల పోటీల ద్వారా స్నేహపూర్వకమైన వాతవరణం పెరుగుతుంది

### - తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**మొయినాబాద్: నవంబర్ 19( ప్రజా జ్యోతి )** విద్యసంస్థల్లో నిర్వహించే క్రీడల పోటీల ద్వారా విద్యార్థుల మధ్య స్నేహపూర్వకమైన వాతవరణం పెరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మెయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి వార్డు పరిధిలోని శ్రీ స్వామినారాయణ్ ఇంటర్నేషన్ గురుకుల్ పాఠశాలలో 'గురుకుల్–2025 ఒలంపిక్స్' పేరిట వివిద క్రీడల పోటీలు బుధవారం జరిగాయి. ఈ పోటీల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడారు. స్వామినారాయణ్ ఇం టర్ నేషనల్ గురుకుల్ పాఠశాలలో చదివే విద్యార్థులు భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు ఎక్కువ ప్రాదాన్యత ఇస్తారని చెప్పారు. విద్యతో పాటు అధ్యాత్మికత, సంస్కృతీ, సంప్రదాయాలు, విలువలతో కూడిన విద్యను ఇక్కడ నేర్చుకుంటారని చెప్పారు. క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి ఎక్కువ ఉండే విధంగా ఈ విద్యసంస్థల్లో బోదించడం మంచి పద్దతన్నారు. ఏడాదికి ఒక్కసారి విద్యసంస్థలలో క్రీడలపోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికితీయవచ్చునని చెప్పారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాదాన్యతన ఇస్తుందని గుర్తుచేశారు. రాబోయే కాలంలో జరిగే ఒలంపిక్స్ పోటీల్లో తెలంగాణకు అధిక బంగారు పతకాలు వచ్చే విధంగా క్రీడకారులను తీర్చుదిద్దుతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అధిక నిధులు కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విఫ్. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, సుఖ్ వల్లభ్ దాస్ జీ స్వామీజీ, పాఠశాల సిబ్బందితో పాటు వివిధ పాఠశాలలకు చెందిన క్రీడకారులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మా భూమిని కబ్జాను కాజేశారు

- మహిళ రైతుల ఆవేదన న్యాయం చేయని అధికారులు
- బడా నాయకులకు వత్తాసు పలుకుతున్న పోలీసు యంత్రాంగం
- కొన్నేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగిన దక్కని ఫలితం
- కన్నీరు మున్నేరు వ్యక్తం చేస్తున్న మహిళా రైతులు



**తలకొండపల్లి నవంబర్19 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలానికి చెందిన గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన గన్నోజు సరస్వతి,గన్నోజు పుష్పాలమ్మలు స్థానికంగా ఉండడం లేదని వారికి వారసత్వంగా వచ్చిన భూమిని కొంతమంది బడా నాయకులు అక్రమంగా ఆక్రమించుకొని,వారిపై అన్యాయంగా దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మహిళా రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఘటన తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లిలో నెలకొంది. గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన గన్నోజు సరస్వతి,గన్నోజు పుష్పమ్మలకు సర్వేనెంబర్ 70/ఇ/2లో 0. 20 గుంటల భూమి కలదు. ఇట్టి భూమిని మాకు వారసత్వంగా రావలసి ఉన్న భూమిని అదే గ్రామాన్ని చెందిన వారి యొక్క బావ అయిన గన్నోజు బుచ్చయ్య అనే వ్యక్తి 2019లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఇదే భూమిని కొంతమంది బడ నాయకులు 2023లో కొనుగోలు చేసి తమ నాయకులు తమ భూమిలో కడీలు వేసి ఉన్న ప్రాంతాన్ని ధ్వంసం చేసి కబ్జా చేశారు. మా భూమిలోకి మమ్ములను రానివ్వకుండా పొలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కొంతమంది రౌడీలను కాపలాగాఉంచి, మా పొలంలోకి మేము వెళ్తే మాపై దాడి చేసి, మా పైనే మళ్లీ అక్రమంగా పోలీసు కేసులు నమోదు చేయిస్తున్నారు. మా పొలానికి అడ్డుగా వస్తున్న వారికి ఎలాంటి సంబంధం లేకుండా కొనుగోలు చేసిన వ్యక్తితో రూపాయి కారు ఒప్పందం కుదుర్చుకొని మాపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇలాంటి చర్యలు తీసుకోకుండా ధరలకే వత్తాసు పలుకుతున్నారు. ఆ భూమి పైకి వెళ్తే మీపైనే కేసులు చేస్తామని మహిళా రైతులను పోలీసులు వేధిస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మాపై పేద రైతులకు న్యాయం చేయాలని వాళ్లు కోరుతున్నారు.

## స్మశానవాటికల అభివృద్ధికి నిధుల హామీ ఎంపీ ఈటెల రాజేందర్ వినతి పై స్పందించిన జోనల్ కమిషనర్

### -జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఏనుగుల తిరుపతి



**బోయినపల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ పరిధిలోని మూడు స్మశానవాటికలుమల్లికార్జున కాలనీ, హరిజన బస్తీ,భవాని నగర్, చాలా కాలంగా అభివృద్ధి లేక తీవ్రంగా నిర్లక్ష్య స్థితిలో ఉన్న విషయాన్ని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ వివరించారు. ఈ సందర్భంలో ఎంపీ ఈటెల రాజేందర్ జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కి ప్రత్యేక లేఖ ద్వారా వినతిపత్రం అందజేశారు. దీనిపై జోనల్ కమిషనర్ తక్షణ స్పందన వ్యక్తం చేస్తూ డిసెంబర్ నెలలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి ప్రజల తరపున, అలాగే ఓల్డ్ బోయినపల్లి భారతీయ జనతా పార్టీ తరపున ఎంపీ ఈటెల రాజేందర్, జోన్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, అశోక్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి జైలు శిక్ష

### - చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్



**చేవెళ్ల నవంబర్ 19(ప్రజా జ్యోతి):** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురు వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధించడం జరిగిందని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ సతీష్ పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పలు ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయగా, నలుగురు వ్యక్తులు కే శంకర్ రెడ్డి, ఇనాయత్ పటేల్, చావ శ్రీకాంత్, ఆఫ్తాబ్ మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకున్నామని ట్రాఫిక్ సీఐ అన్నారు. వారికి బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా వారిని బుధవారం చేవెళ్ల కోర్టు యందు మెజిస్ట్రేట్ విజయ్ కుమార్ ముందు హాజరుపరిచామని అన్నారు. విచారణ చేసిన న్యాయమూర్తి నలుగురు వ్యక్తులకు 1 రోజు జైలు శిక్షతో పాటు రూ. 1000 రూపాయల జరిమానా విధించారని అన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని ట్రాఫిక్ సీఐ సతీష్ సూచించారు.

# దేశ భద్రత అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన త్యాగాలను మరువలేం

## విద్యార్థుల పరీక్ష రుసుములు చెల్లించి ఔదార్యాన్ని చాటిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్



**కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ఏకక మహిళా ఇందిరా గాంధీ అని ఎన్ ఎస్ యు ఐ నాయకులు గులాబ్ జాన్ అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా షాపూర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఉక్కుమహిళా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అండగా పిలుస్తానని అన్నారు. షాపూర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 88 మంది విద్యార్థుల పరీక్ష రుసుములను స్వయంగా చెల్లించి, ఆ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందజేశారు. అదనంగా పదవ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించే విద్యార్థికి ఉన్నత విద్య కోసం సహాయం అందిస్తానని గొల్ల జాన్ తెలిపారు. ఇందిరా దేశ నిర్మాణంలో చేసిన కృషి, పేదల సంక్షేమానికి చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు, దేశ భద్రత%–%అభివృద్ధికి చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆమె నాయకత్వం భారత యువతకు స్ఫూర్తి ప్రదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు అమ్మానాన్నల ఆశలు నిలబెట్టాలని, గురువుల మాటలు గౌరవించాలని అన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలకు వ్యక్తిగత నైపుణ్య శిక్షణ తరగతులు అవసరంవిద్యార్థులకు చదువుతో పాటు విలువలు, సంస్కారం తప్పనిసరి. తల్లిదండ్రులు, గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి. మనల్ని నిస్వార్థంగా ప్రేమించేది అమ్మానాన్నలు, గురువులే. నేడు కొంతమంది యువత డ్రగ్స్, చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. ప్రభుత్వం డ్రగ్స్ భూతాన్ని నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. అమ్మానాన్నలు మనపై పెట్టుకున్న ఆశలను గుర్తుంచుకొని లక్ష్యసాధన దిశగా కష్టపడాలి, తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని గొల్ల జాన్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, నాయకులు రితివిక్, సాద్విక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలందరికీ ప్రభుత్వ చీరెలు ఇస్తాం

### నేటి ఇందిరమ్మ జయంతి నుంచి డిసెంబర్ 9 వరకు పంపిణీ

### మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళాశక్తి



**మహేశ్వరం, నవంబర్ 19,(ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులందరికీ చీరెలు పంచాలని తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ గారు నిర్ణయం తీసుకోవటం హర్షనీయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని డిసెంబర్ 9 (తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం) వరకు కొనసాగుతుందని కిచ్చెన్న తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ మహిళా సమాఖ్య ద్వారా ప్రతీ ఆడబిడ్డకు చీరెలు అందిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు . ఇప్పటికే మహిళలకు రూ. 27వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలెండర్ సహా సోలార్ పవర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు ఇలా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని కేఎల్ఆర్ గుర్తు చేశారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక పథకాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని అన్నారు.

# భారతదేశ అభివృద్ధికి ఇంద్రగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం



## - కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు ఏకైక మహిళా ప్రధాన మంత్రి, భారత రత్న, ఉక్కు మహిళా, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్కకార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గరీభి హటావో అనే నినాదం తో దేశం లో పేదరిక నిర్మూలం కోసం పాటుపడిన ఇందిరమ్మ, శత్రు దేశాలతో సింహ స్వప్నం లా గడగడ లాడించిన ఇందిరమ్మ, దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయం అని, దేశం కోసం తన ప్రాణాలని సైతం అర్పించిన ఘనత తనదని భయం ఎరుగని ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, దేవసహాయం రవి, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర, కొమ్ము బాబు, రామక్రిష్ణ రెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, మనోజ్ కుమార్, కిరణ్, మెహబూబ్ మహిళా నాయకురాళ్ళు రేష్మ, వనజ, వాణీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన..!!




**తలకొండపల్లి నవంబర్19 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా సవరణకు మరోసారి షెడ్యూల్ ప్రకటించింది..

నవంబర్ 20 నుంచి 23వ తేదీ వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది.

**స్పెషల్ డ్రైవ్**

నవంబర్ 20న ఓటర్ల దరఖాస్తులు,అభ్యంతరాల స్వీకరణ,తప్పుల సవరణ

నవంబర్ 22న ఓటర్ల దరఖాస్తులు,అభ్యంతరాల పరిష్కారం

నవంబర్ 23న తుది ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల ప్రచురణ

**3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు**

మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా.. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి.. ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది.

**మిగతా పార్టీలపై ప్రభావం**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీలన్నింటిపై ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో బీసీలకు రిజర్వేషన్ల సందర్భంగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ఇప్పుడు ఆ రకంగా అమలు చేయపోతే .. ఆ పార్టీలకు బీసీలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఇప్పటికే 22-23 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువుదీరకపోతే ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన దాదాపు రూ. 3 వేల కోట్లు ల్యాప్స్ కానున్నాయి. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో 50 శాతంలోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.

# దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసింది ఇందిరా గాంధీ

### - టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశ సేవకేతన జీవితాన్ని అంకితం చేసిందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కుమహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలానగర్ డివిజన్ లో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూల మాల చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో జన్మించారు. చిన్నతనంలోనే తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సహకారం తో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేసారు. ఆమె బలమైన, దృఢ సంకల్పం కలిగిన నాయకురాలు. జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు, 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగ నిలిచి పోయారని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, తూము ఎల్లారావు, ఎల్లేష్ యాదవ్, సంధ్య, పులి శివ, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజపుత్, సునీల్ యాదవ్, మధు సుధన్ నర్సింహా యాదవ్, ఎండీ చున్ను పాషా, మల్లేష్ యాదవ్, తూము కొండల్, జోజమ్మ, బండి సుధ, రజిత, మాధురి, కర్రేమ్మ, మస్తాన్, మైసయ్య యాదవ్, ఎండీ నయీమ్, తూము సచిన్, తోట రాజు,హరీష్‌రాయపాటి, సప్పిడి వినీత్, హరి ప్రసాద్, భరత్, శివ గౌడ్, మోహన్ రావు,తదితరులు నాయకులు, పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావును అభినందించిన

### - మత్స్యకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్

### - మత్స్యకారుల సమస్యలను మెట్టు సాయి దృష్టికి తీసుకెళ్లిన

### - సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు



**మహేశ్వరం, నవంబర్ 19, (ప్రజా జ్యోతి)** మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావును మత్స్యకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పాశం నరసింహారావు మెట్టు సాయికుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాశం నరసింహారావు నిత్యం మత్స్య కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఎప్పుడు ఇలాగే మత్స్య కార్మికుల సమస్యల కోసం కృషి అందరికీ ఆదర్శంగా నిలవాలని మెట్టు సాయికుమార్ ఆకాంక్షించారు. సందర్భంగా పాశం నరసింహారావు మత్స్య కార్మికుల సమస్యలను వారి ఎదుర్కొంటున్న వాటిని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి సమస్యలను వాటి పరిష్కారానికి తరవంతులు కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారని నరసింహారావు తెలిపారు. మత్స్య కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని నరసింహారావు అన్నారు.

# ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శిగా జెట్టి కుసుమ్ కుమార్ నియామకం

### - మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** ఏఐసీసీ కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ ని వారి స్వగృహంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, పార్టీపట్ల ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలి

### - కలెక్టర్ మనుచౌదరికి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కలెక్టర్ మనుచౌదరిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా అల్లాపూర్ డివిజన్లోని ముస్లిం గ్రేవియార్డ్ కు (యూసఫ్ నగర్) సంబంధించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతము చేయాల్సిందిగా, అలాగే కేపిహెచ్బి డివిజన్లోని రమ్య గ్రౌండ్ లో టి.ఎస్ హౌసింగ్ బోర్డు ఎమ్యూనిటీస్ స్థలము హ్యాండోవర్ చేసుకొని పాఠశాల నిర్మాణానికి సంబంధించి పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతము చేయాలని, నిరుపేదలకు ఉపయోగపడే పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఇప్పటికే పాఠశాల నిర్మాణం కొరకు పునాదులు వేసామని పనులు ముందుకు సాగక అక్కడ అస్తవ్యస్తంగా తయారైందని పాఠశాల నిర్మాణం పూర్తయితే ఎంతో మంది నిరుపేదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చేరబండ రాజు నగర్ లో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాదయాత్ర



**బాలానగర్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజు నగర్‌లో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు స్థాని క కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్థానికులు డ్రైనేజీ తరచుగా పొంగిపోవడం, అలాగే మంచినీటి సరఫరా సక్రమ ంగా అందక ఇబ్బందులు పడుతున్న విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజ ల సమస్యలను విన్న వెంటనే కార్పొరేటర్ రవీందర్ రెడ్డి వారితో పాటు ఉన్న వాటర్ వర్క్స్ అధికారులకు అంశాన్ని వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, బస్తి అసోసియేషన్ ప్రధా న కార్యదర్శి సి. హెచ్. సాగర్, సభ్యులు జగన్, కిట్టు, శ్యామ్, రూబెన్ తోపాటు నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, నర్రా దేవేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ముత్యాల మురళీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- ఎంపీడీవో రాధారాణి



**యాచారం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** మురికి నీటిని నిలువ చేసే ప్రధానమైన స్థలాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు సత్వరమే జరగాలని ఎంపీడీవో రాధారాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని తాడిపర్తిలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, ఎస్బిఎం స్కీం ద్వారా నిర్మిస్తున్న ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి కేంద్రం, గ్రామపంచాయతీలో కొనసాగుతున్న పనులతో పాటు ఓటరు జాబితాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో జాప్యం జరగకుండా నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. గ్రామం చివరన వదిలేసిన మురికి నీరు గుంతల్లో నిల్వ ఉండకుండా ఎస్బిఎం స్కీం ద్వారా ఇంకుడు గుంతలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామపంచాయతీలో క్రమం తప్పకుండా నిర్వహించే పనులు సవ్యంగా జరగాలని సిబ్బందికి సూచించారు.

# మంఖల్ గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

## మంఖల్ 8వ వార్డు అధ్యక్షుడు తొండిపల్లి గిరి



**మహేశ్వరం, నవంబర్ 19, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో మంఖల్ గ్రామంలో బుధవారం నాడు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశం రాష్ట్రం సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొండిపల్లి గిరి, 8వ వార్డు అధ్యక్షుడు, శివగాళ్ల యాదయ్య అగ్రికల్చర్ డైరెక్టర్ బాకీ సాల్మన్ ఇందిరమ్మ కమిటి సభ్యులు, కప్పల రాజు ఎస్సి సెల్ అధ్యక్షుడు తుక్కుగూడ మున్సిపాలిటీ బాకీ నవీన్, అక్కంగారి బాలరామ్, బాకీ ప్రకాష్, భారీగాళ్ల నర్సింహ, కప్పల కరుణాకర్, కప్పల జయ సూర్యా, బాకీ రాజకుమార్ బాకీ బాలరాజ్, కామొల్ల దేవేందర్ ఇతరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత కోసం రక్తం చిందించిన వీర వనిత శ్రీమతి ఇందిరా గాంధీ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఇందిరాగాంధీ పాలన తలపిస్తుంది ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అభివృద్ధి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కీర్తిశేషులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశ తొలి మహిళా ప్రధానిగా సేవలందించారు పాకిస్తాన్ చైనా భారత యుద్ధంలో భారత సైన్యం సత్తా స చాటి ప్రపంచ దేశంలోనే భారత గొప్పతనాన్ని తెలియజేశారు దేశంలో ఉన్న ప్రతి పేదవాడికి రోటీ కపడా మఖాన్ అందాలని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి దేశంలో భూ సంస్కరణ చట్టాన్ని తెచ్చి భూమి లేని నిరు పేదలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వ్యవసాయ భూములు భూ హక్కులు కల్పించి బ్యాంకులను, బౌల జాతి పరిశ్రమలను జాతీయం చేసి భారత ప్రజలకు పేద ప్రజలకు అంకితమిచ్చిన ఉక్కుమనిషి ఇందిరాగాంధీ అన్నారు దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను భద్రత సిబ్బంది తుపాకి గుండ్లకు బలి అయినా వీర వనిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారు రేవంత్ రెడ్డి పరిపాలన ఇందిరాగాంధీ పాలన తలపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కూకట్పల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే బి సంజీవరావు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్ యాదగిరి కాంగ్రెస్ మహిళా నాయకులు జై మంగ సి హెచ్ లక్ష్మి తిరుపతమ్మ సుజాత జి లక్ష్మి బండి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి కార్తీకమాస వనభోజన మహెరీత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ




## -పద్మశాలి కార్తీకమాస వనభోజన మహెరీత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

**కుత్బుల్లాపూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహెూత్సవం నకు సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరు పేరునా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజ నాలను ఆశించి వన భోజనాలు జరుపు కునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపు కునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసు ధైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్యసాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంభందాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి సత్యనారాయణ అన్నారు. వనభోజనాలనునిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులరాలు గుంటుక రూప, పద్మశాలి సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు పరండ్ల శారదా, పద్మశాలి సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షులు గుండేటి శ్రీధర్, గాజులరామారం పద్మశాలి సంఘం నాయకులు సాయినాథ్ నేత, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, సినీయర్ జర్నలిస్ట్ లు ఈనాడు శ్రీనివాస్, టి రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి నాగభూషణం, పాండు, జి రాజశేఖర్, టాక్స్ శ్రీనివాస్, గోసిక్ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

- కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం
- ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ
- త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం



**మహేశ్వరం, నవంబర్ 19, (ప్రజా జ్యోతి)**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు.

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి**
**జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు తడక నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ ,సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దేశ సేవలో నిలిచిన మహనీయురాలు ఇందిరా గాంధీ

## -మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

**శామీర్ పేట్, నవంబర్ 19, (ప్రజాజ్యోతి)** దేశానికి, పేద ప్రజలకు ప్రధానిగా ఇందిరాగాంధీ ఎనలేని సేవలు చేశారని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆధ్వర్యంలో అలియాబాద్ చరస్తాలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ విశిష్ట సేవలను గుర్తు చేశారు. ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ సర్పంచ్ లు కంఠం కృష్ణారెడ్డి, ఏళ్ల మల్లేష్, పట్టా బాల్ నర్సింహా, ఏఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుకోడూరి నర్మదా, అబ్బ గౌని భాస్కర్ గౌడ్, చాట్లపల్లి నర్సింగ్, యాదగిరి, ముద్దం వీరారెడ్డి, తుంకి స్వామి, కొమ్ము వినోద్, ర్యాకల నాగేష్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





**పరిగి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామి వ్రతంలో వారితో పాటు మాజీ ఎంపీపీ కరణం అరవింద రావు, పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ శివన్నోళ్ల భాస్కర్, జాక్ రవికుమార్, ముకుంద శేఖర్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**బషీరాబాద్ నవంబర్ 19 ప్రజాజ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల బషీరాబాద్ నందు ఇసుక ఆక్రమ రవాణా చేస్తున్నారని బషీరాబాద్ పోలీసులకు నమ్మదగిన సమాచారం రాగా బషీరాబాద్ పోలీసు వారు ఇందర్ చెడ్ రోడ్డుపైన ఇసుక అక్రమ రవాణా గురించి వాహనాలు తనికి చేస్తుండగా అర్ధరాత్రి 12:30 గంటలకు బషీరాబాద్ రైస్ మిల్ వెనకాల గల వాగులో నుండి ఒక ట్రాక్టరు ఇసుకను నింపుకొని ఇందర్ చెడ్ రోడ్డు పైకి ఎక్కి మొడల్ స్కూల్ దగ్గరికి రాగా బషీరాబాద్ పోలీసు వారు అట్టి ట్రాక్టర్ ను ఆపి డ్రైవర్ యొక్క వివరాలు అడగగా ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ పేరు మరాఠీ శ్యామ్ తండ్రి అంబాదాస్ బషీరాబాద్ గ్రామం మండలం అని తెలిపినాడు. బషీరాబాద్ పోలీసు వారు ట్రాక్టర్ డ్రైవరు ను ఇసుక తీసుకురావడానికి ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయా అని అడగగా అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నానని ఒప్పుకోగా పోలీసు వారు పంచనామా నిర్వహించి బషీరాబాద్ పీఎస్ కుతరలించి ఎలాంటి ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు.

## దోమ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం



**దోమ నవంబర్ 19 (ప్రజా జ్యోతి ) :** పండిత జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. వివిధ పాత్రల్లో అనగా కలెక్టర్ గా, డిఈఓగా , ఎంఈఓ గా,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా తమ తమ పాత్రల్లో మంచిగా ఒదిగి పోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులుగా చాలా చక్కగా టి ఎల్ ఎం చార్టుల ద్వారా విద్యార్థులకు చిన్ని చిన్ని మాటలతో బోధన చేయడం జరిగింది. అలాగే పిఈటిలు గా ఆటలను తోటి విద్యార్థులకు ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నిజజీవితంలో మీరు ఎన్నుకున్న ఈ యొక్క వృత్తిని చేపట్టాల్సిందిగా ఆ దిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని ఆశీర్వదించడం జరిగింది. అలాగే చిన్నప్పటినుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించేటట్లు సమాజం పట్ల అంకితభావంతో ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గుర్తుంచుకోవాలని పెద్దలందరి నీ గౌరవిస్తూ తమ విద్యను కొనసాగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శ్రీవిద్య,బి. నాగలక్ష్మి,పి రాజా మణి,ఎం అంజనీ కుమారి,రామానుజనమ్మ,ఎన్. రమాదేవి ఫర్జానా బేగం,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొనడం జరిగింది .

# హరిత విప్లవం, పేదరికం నిర్మూలనకై కృషి చేసిన ఇందిరాగాంధీ

### - మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు
### - మండలం మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 19,(ప్రజా జ్యోతి)** దేశ ప్రగతి, పేదల అభ్యున్నతిలో చెరగని సంతకం హరిత విప్లవం, పేదరికం నిర్మూలనకై కృషి చేసిన భారత తొలి మహిళామాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కందుకూరు మండలంమాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండలం కేంద్రంలో ఇందిర గాంధీ 68వ జయంతినీ పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రానా ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, సూరసాని ప్రతాపరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్, మాజీ వార్డు సభ్యులు సురసాని రామ్ రెడ్డి, సయ్యద్ అజిత్, వరికుప్పల బాబు, బుక్క పాండురంగారెడ్డి కృష్ణ, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్, ఏఎంసీ డైరెక్టర్ అంకగళ్ల దర్శన్, సరికొండ చిన్న జగన్ ,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రవీణ్, చిందం శ్రీకాంత్, మంగలి, ప్రశాంత్ కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవరెడ్డి, జపాల బలరాం,సీనియర్ నాయకులు మహమ్మద్ మోహిన్, రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

# విద్యార్థి దశ నుంచే ఓటింగ్ పై అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్ రెడ్డి. ఆర్ఐ,స్వప్న.



**ధారూర్ నవంబర్ 19(ప్రజా జ్యోతి)** ఎన్నికల విధానంపై విద్యార్థి దశనుంచే విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష ్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్ రెడ్డి, అన్నారు. మండలంలో నాగస ముందర్ ,అల్లాపూర్,గడ్డమీది గంగారం. నర్సాపూర్. కుక్కుంద, కొండాపూర్ కలాన్. హాస్ పల్లి. గట్టెపల్లి. మునుర్ సోమారం తదితర గ్రామాలలో చునావ్ పాఠశాలలో కార్యక్రమం బుధవారంనాడు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగసముందర్ హెచ్ఎం. రమేష్. ఆర్ఐ లు దేవేందర్ రెడ్డి. స్వప్న ఈ సందర్భంగా మాట్లాడుతూ..... చునావ్ పాఠశాలలు కమ్యూనిటీ సభ్యులను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను ఆసక్తికరమైనకార్యకలాపాలు మరి యు ఆచరణాత్మక అనుభవాల ద్వారా నిమగ్నం చేయడానికి ఒక వేదిక. ఇది వారి ఎన్నికల హక్కులపై వారికి అవగాహన కల్పించడానికి మరియు నమోదు మరియు ఓటింగ్ యొక్క ఎన్నికల ప్రక్రియతో వారికి పరిచయం చేయడానికిఉపయోగపడుతుంది. చునావ్ పాఠ శాలలు గ్రామీణ సమాజాలకు ప్రత్యేక మైన ఈయల్సి లు. కార్యకలాపాలు మరియు ఆటలుసభ్యులను ఉత్తేజపరిచేందుకు మరి యు ప్రేరేపించడానికి రూపొందించబడ్డాయి. తద్వా రా వారు ఆలోచించడానికి మరియు ప్రశ్నలు అడగడానికి ప్రేరేపించబడతారని అన్నారు. చునావ్ పాఠశాల సభ్యులు వీటిని కలిగి ఉంటారు. 14-17 సంవత్సరాల వయస్సు గల టీనేజర్లు. 18-19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు యువ మరియు మధ్య వయసు కల్గిన మహిళలు. సీనియర్ సిటిజన్లు అంగవైకల్యాలున్న వ్యక్తులు 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు,పాఠశాలకు తప్పని సరిగ వెళ్ళాలి. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రతి సమాజం నుండి ప్రజలు చునావ్ పాఠశాలలో మనం ఏమి చేయాలి...? చునావ్ పాఠశాలల్లో సభ్యులు ఆసక్తికరమైన మరియు ఆలోచింపజేసే ఎక్కువగా తరగతి గది ఆధారిత కార్యకలాపాలు మరియు ఆటలలో పాల్గొంటారు. కార్యకలాపాలు (కాబోయే) ఓటరు'గా మారడానికి సహాయపడే నిర్దిష్ట అభ్యాసాన్ని అందించడానికి జాగ్రత్తగా మరియు ఆటలు ఉన్నాయి. ఇవి సాధికార రూపొందించా బడతాయని అన్నారు. చునావ్ పాఠశాలను ఎవరు సమన్వయం చేస్తారు అంటే పాఠశాల కన్వీనర్. మత్ దాత ప్రశిక్షక్,పాఠశాలలో రోజువారీ కార్యకలాపాలను నిర్వహిస్తారు. ఆయన సభ్యులందరినీ ఆసక్తికరమైన కార్యకలాపాలలో పాల్గొంటారు. ఇక్కడ మీరు కథలు వినడం ఆటలు ఆడటం. పాటలు చదవడం. కామిక్ పుస్తకాలు గీయడం మరియు మాక్ ఎలక్షన్లో ఎన్నికల అధికారులు మరియు అభ్యర్థుల పాత్రను పోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి. గ్రామ పాలనా అధికారులు సయ్యద్ సమీర్. రామకృష్ణ. బసయ్య గౌడ్. తదితరులు పాల్గొన్నారు.



# 1.98 కోట్ల రూపాయలతో పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి

### మంజూరు చేసిన 3 షెడ్లు, టాయిలెట్ బ్లాక్స్, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్
### హామ్ పథకం లో 10 వేల కోట్లతో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు
### ఒఆర్ఆర్ నుండి లగచర్ల పారిశ్రామిక వాడ వరకు రేడియల్ రోడ్డు



**పరిగి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పరిగి పట్టణంలో 1.98 కోట్ల రూపాయలతో మంజూరు అయినటువంటి నూతన షెడ్లు, టాయిలెట్స్, అలాగే సిసి రోడ్లకు మార్కెటింగ్ పాలక వర్గంతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి గురించి ప్రతిపాదనలు తీసుకువెళ్లి ప్రత్యేక చొరవ తీసుకొని రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తమ పంటలను అమ్ముకోవడానికి మార్కెట్ కి వచ్చే రైతులు ఏలాంటి ఇబ్బంది కాకుండా షెడ్ల నిర్మాణం అలాగే సిసి రోడ్లు మరియు టాయిలెట్స్ త్వరలో కట్టి అందుబాటులోకి తెస్తామని రైతులను అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రైతులకు పంట కొనుగోలు కేంద్రాలకు సంబంధించినటువంటి ఏలాంటి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్ని రకాల పంటలను కొంటుందని తెలిపారు.. పరిగి ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి పనులను చేపడుతున్నామని దాంతో భాగంగానే హామ్ పథకం ద్వారా పదివేల కోట్ల రూపాయల వేచ్చించి ప్రభుత్వం ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని ప్రధాన లక్ష్యంతో మంజూరు చేసిందని గుర్తు చేశారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామానికి బీడీ రోడ్డు కట్టాలని ప్రధాన లక్ష్యంతో హామ్ పథకం తెచ్చామని అన్నారు. ఒఆర్ఆర్ నుండి లగచేర్ల వరకు రేడియేల్ రోడ్డు మంజూరు అయ్యిందని ఈ రోడ్డు నిర్మాణం వల్ల లాగా చర్ల పారిశ్రామిక ప్రాంతానికి ఒఆర్ఆర్ రోడ్డు నుండి అత్యున్నత టెక్నాలజీ తో కూడినటువంటి ప్రపంచ స్థాయి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ రోడ్డు పరిగి మండలం, దోమ మండలం పలు గ్రామాల ద్వారా నగచర్ల పారిశ్రామిక వాడకు చేరుకుంటుందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిగి కి విచేసి రైతులకు విద్యుత్ సమస్యలను తీర్చడానికి సుమారు 100 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా సుమారు 1000 కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారని గుర్తు చేశారు. ఇప్పటికే రైతులకు మూడో విడతలుగా రైతు భరోసా నిధులు మంజూరు చేశారని పోయిన విడతలో తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని దృఢ సంకల్పంతో ఉన్నారని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి సహకారంతో చేపడుతామని తెలిపారు.. రాబోయే రోజుల్లో మరిన్ని సదుపాయాలు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్ సిద్ధాంతి పార్థసారథి పంతులు పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మండలాధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## కొండాయిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ వెంకట్



**దోమ నవంబర్ 19 ( ప్రజా జ్యోతి ) :** పండిత జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాల కొండయిపల్లి నందు స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. వివిధ పాత్రల్లో అనగా కలెక్టర్ గా డిఈఓ గా, ఎంఈఓ గా, హెడ్మాస్టర్ గా విధ్యార్థులు తమ తమ పాత్రల్లో మంచిగా ఒదిగి పోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయులుగా చాలా చక్కగా టి ఎల్ ఎం చార్టుల ద్వారా విద్యార్థులకు చిన్ని చిన్ని మాటలతో బోధన చేయడం జరిగింది. అలాగే పిఈటి లు గా ఆటలను తోటి విద్యార్థులకు ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ.. విధ్యార్థులు నిజ జీవితంలో వారు ఎంచుకున్న ఈ యొక్క వృత్తి ఏదైతే ఉందో అది చేపట్టాల్సిందిగా ఆదిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని ఆశీర్వదించడం జరిగింది. అలాగే చిన్నప్పటినుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించేటట్లు సమాజం పట్ల అంకితభావంతో ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గుర్తుంచుకోవాలని పెద్దలందరినీ గౌరవిస్తూ తమ విద్యను కొనసాగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లాల్య నాయక్, పాఠశాల హెచ్ఎం పరిపూర్ణ, దిరసంపల్లి హెచ్ఎం కేశవులు మరియు ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు..

## భవాని థియేటర్ యాజమాన్యానికి షోకాజ్ నోటీస్ అనుమతి పొందాకే పనులు ప్రారంభించాలి



**పరిగి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నాలా, బఫర్ జోన్ లో ఎలాంటి అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్న భవానీ థియేటర్ యాజమాన్యానికి బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. కొత్తచెరువు నాలా, బఫర్ జోన్ లో ఎలాంటి అనుమతి లేకుండా కాంపౌండ్ వాల్ కడుతున్నారని పలు దినపత్రికలో వచ్చిన కథనానికి సోమవారం ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ అధికారులు స్పందించి కాంపౌండ్ వాల్ వినిపివేయాలంటూ ఆదేశించిన విషయం తెలిసింది. మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తన సిబ్బందితో బుధవారం ఉదయం షోకాజ్ అందజేశారు. ఇరిగేషన్ అధికారులు ఎన్ఓసి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి పత్రం పొందిన తర్వాత కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఆదేశించారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

- బాల్య వివాహాలపై కళాజాత ప్రదర్శన,
- బాల్య వివాహాలను నిర్మూలిద్దాం,
- ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి,



**ధారూర్/బంట్వారం, (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని తోర్మామిడి గ్రామంలో బుధవారం బాల్య వివాహాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు, చిన్నతనంలో బాలికలకు బాల్య వివాహాలు చెయ్యడం వల్ల జరిగే అనర్థాలను కళాకారులు తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు, బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలికల జీవితాన్ని ఆనందమయంగా మారుద్దాం అంటూ పాటల ద్వారా వివరించారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ..... చిన్నతనంలో బాలికలకు పెళ్లిళ్లు చేస్తే చట్టపరమైన శిక్షల గురించి గ్రామస్తులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కళాకారులు చిరంజీవి, రవితేజ, శారద, మాధురి దేవి, రవి ప్రసాద్, వరప్రసాద్, అంగన్వాడీ టీచర్లు మాధవి, రాజలక్ష్మి, లలిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా మోమిన్‌పేట్ మండలంలో చైతన్య కార్యక్రమం





**మోమిన్ పేట్ నవంబర్ 19 ప్రజా జ్యోతి )** వికారాబాద్ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి డిడబ్ల్యూ కృష్ణవేణి, జిల్లా కలెక్టర్, సిడిపిఓ సూచనలు మేరకు మోమిన్‌పేట్ మండలంలో బాల్యవివాహాలు నివారిద్దాం బాలబాలికల భవిష్యత్తు కాపాడుదాం" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎం. చిరంజీవి కళా ప్రదర్శన బృందం ప్రత్యేకంగా పాల్గొని ప్రజలలో చైతన్యం రేపే విధంగా ఆకట్టుకునే నాటికలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు చేశారు. కళాకారులు ఎం. రవితేజ, ఎం. శారదా, మాధురి దేవి, వి. రవి ప్రసాద్, వి. వరప్రసాద్ బాల్యవివాహాల ప్రమాదాలు, వాటి వల్ల కలిగేదుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. అవగాహనకార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్లు ఆధ్వర్యంలో నిర్వహణఈ కార్యక్రమం పూర్తిగా అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సాగింది. చేయి చేయి కలుపుదాం %-% బాల్య వివాహాలు అరికడదాం" అనే నినాదంతో గ్రామాలలో ఇంటింటికి చైతన్యం చేర్చే ప్రయత్నం చేశారు. పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఈకార్యక్రమానికి సిడిపిఓ ప్రవీణ, సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడీ టీచర్లు ప్రమీల, వసంత, రేణుక, మమత, భాగ్య, ఆశ వర్కర్లు స్వరూప, సుకన్య, సునీత, గ్రామ ఉద్యోగులు, గ్రామ పెద్దలు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమ ప్రధాన సందేశంకళాకారులు మరియు శాఖ అధికారులు బాల్యవివాహాలు బాలబాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై చూపే తీవ్రమైన ప్రభావాలను వివరించిపిల్లలు 18 సంవత్సరాల కంటే ముందు వివాహం చేయకూడదుబాల్యవివాహం చట్టరీత్యా నేరంప్రతి కుటుంబం, గ్రామ సమాజం కలిసి రావాలిఅనే ముఖ్యమైన సందేశాలను ప్రజల్లోకి చేరవేశారు. కార్యక్రమం గ్రామస్తులను బాగా ఆకట్టుకుని, బాల్యవివాహాలపై గ్రామాల్లో చైతన్యం పెంపొందించడంలో ముఖ్యమైన అడుగు పడింది. అని ఎంపిడిఓ సృజన సాహిత్య అన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుంది**

**-వచ్చే నెల 1 నుంచి 9 వరకు ప్రజాపాలన సదస్సులు**

**-అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు నవంబర్ 19 ప్రజా జ్యోతి :-** అధికారులు అందరూ కూడా సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవిసి బాధ్యత తీసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధికా రులకు సూచించారు. బుధవారం రోజు తాండూరు మండల పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో ఏర్పా టు చేసిన వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చేనెల డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట నున్న ప్రజాపాలన వారోత్సవాల్లో అన్ని గ్రామాలను పర్యటిస్తానని చెప్పారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి సమ స్యలను పరిష్కరించె విధంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వం పేదలకు 200 యూనిట్ల వరకు సరఫరా చేస్తున్న విద్యుత్తు నిరంతరం అంతరాయం లేకుండా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం కల్పించే కనీసా సౌకర్యాలలో భాగంగా త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాలో కూడ నిర్లక్ష్యం వహిం చొద్దని అధికారులకు సూచిం చారు. గ్రామాలలో అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతులు కల్పించ డంలో ఉన్నత స్థాయి అధికారుల నుండి కిందిస్తా అధికారుల వరకు సమన్యంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అంతే కాకుండా ఇదివరకు గ్రామా ల్లో వన మహోత్సవం ద్వారా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ ఏడాదిలో అధిక వర్షపాతం నమోదు కావడంతో పంటలు పాడై పోయి ఎంతో మంది రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం పత్తి రైతులకు పత్తి విక్రయాలు చేసేందుకు సిసిఐ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో వచ్చే ఏడాదిలో అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ నూతన భవనాలు, పాఠశాల ప్రహారీలు, కిచెన్ షెడ్లు, టాయిలెట్లు, అంగన్వాడీ భవనాలు, గోదాములు మంజూరు చేస్తామని చెప్పారు. అందుకుగాను ప్రతిపాద నలు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారు లకు సూచిం చారు. క్షేత్రస్థాయిలో పనులను అధికారులు ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని హౌసింగ్ ఏఈ, ఆయా పంచాయతీ కార్య దర్శులను ఆదేశించారు. అధికా రులు ప్రజలకు అందుబా టులో ఉండాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ల ద్వారా మందు పిచికారి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యం ఏ సత్తర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.



## ఆక్సిడెంట్స్ (బ్లాక్ స్పాట్స్) జరిగే ప్రదేశాలను సందర్శించిన పోలీస్ అధికారులు, హైవే ఇంజనీర్లు

**పరిగి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్సిడెంట్స్ (బ్లాక్ స్పాట్స్) జరిగే ప్రదేశాలలో పరిగి సిఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ బి. మోహన్ కృష్ణతో పాటు నేషనల్ హైవే నెం.163 డిఈఈ నరేందర్, జెఈఈ సురేందర్ బుధవారం సందర్శించారు. అట్టి ప్రదేశాలలో యాక్సిడెంట్స్ నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలు, అక్కడి ప్రమాదాలకు కారణాలను విశ్లేషించి, నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదేశాలలో తరచుగా ప్రమాదాలు జరిగే కారణాలను అధ్యయనం చేయడం, వాటిని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వంటివి చేపట్టడం జరుగుతుందని అన్నారు.

